# రాలిన గులాబి

రచన:
కుమారి తాళ్ళూరి పర్వేకవర్ధని.

(గత సంచిక తరువాయి)

కాని ఈపా? కామేశ్వరరావుగారు బాగా పట్టుబట్టారు.

ఆ రాత్రి పక్క మీద నిద్ర పట్టక అటూ ఇటూ దొర్లసాగింది. ఆలోచనలు ఆమె మనస్సును అల్లకల్లోలం చేస్తున్నాయి. తమకు ఉన్న ఆస్తి ఒక్కటే-అది పొలం. ఆపొలాన్ని అమ్మివేసి తనకు పెండ్లి చేస్తే జరిగేదేవిటి?

తండ్రికి కుటుంబం పరువు ప్రతిష్ట ముఖ్యం. పెద్ద కుమార్తె పెండ్లి చేస్తే గాని తరువాత వారి సంగతి ఆలోచించటానికి వీలుకలుగదు. ఉన్న పొలం అమ్మి తన పెళ్ళిచేస్తే మిగతా వారి గతి!

చెల్లెళ్ళిద్దరూ క్రూరంగా చూస్తూ అడిగినట్లయింది: 'నీ స్వార్థంకోసం-మా జీవితాలు కనమైనాయి-నీ పెండ్లికి పొలం అమ్మారు-మాకింకేం మిగిలిగింది -మరి మా పెళ్ళి జరిగేదెట్లా!...నీలాంటి వారం కామా ? మాకూ కోర్కెలు లేవా! మాకూ సుఖం అక్కర్లేదా? మాకు పెండ్లి అనవసరమా?' భయంగా కనులు మూసుకుంది కవిత.

తమ్ముళ్లు జాలిగా చూస్తున్నారు - 'నీకు పెళ్ళయిందక్కా - నీవు హాయిగా నేవున్నావు- మా గతో...ఎంత హీనంగా బ్రతుకుతున్నామో చూడు - రోజుకొక్క పూటన్నా తినటానికి లేదు - ఆ పొలం నీకే చెల్లింది- మేము ఇంకెన్ని రోజులు బ్రతుకుతామో...'

కవిత హృదయం ఆలోచనలతో దహించుకుపోయి ద్రవిస్తోంది.

మరణశయ్యపై తండ్రి - 'నీకు పెండ్లి చేశాను కవితా. నీ జీవితం బాగు చేశాను నేనేమైనానో చూడు. మంచంది గే ఓపిక లేదు నీ తరువాత వాళ్ళను చూసే శక్తిలేదు. ఈ రోజో రేపోనన్న ?గం...'

'అమ్మా' అంటూ అరచింది మాట గొంతుక పెగలని కవిత.

'చాలమ్మా-కవితా...నీ ఒక్కదానికోసం

---

రూమ్‌లో శంకర్, అతని భార్య కమల, స్నేహితుడు శేఖర్—ముగ్గురూ కలిసి కూర్చున్నారు.

శంకరే ముందుగా నిశ్శబ్దాన్ని బ్రద్దలు చేశాడు— 'మన మనోబలం వున్నతమైనది కాదు. ఏమంటే, మనం నిర్మించుకున్న కొన్ని సిద్ధాంతాలమీదనే మనం ఆధారపడివున్నాం. కాని మన అవసరాలు వాటిని పాటించవ్. అందుచేత, అవసరమైన విషయం ఏమిటంటే, వాటన్నిటినీ మించిపోయి - ఎవరికివారు ఆత్మాశ్రితులై, ఎవరికి తోచినట్లు వాళ్ళు వాళ్ళు అవసరాల కనుగుణంగా నడచుకోవాలి.'

'శంకర్! నీ వనుకున్నట్లు కాక, మన జీవితాలపై ఆ నియమాలబలం అధికం. ఆ నియమాలని వుల్లంఘించకూడదు. వాటిని అతిక్రమించదలచి, మనుష్యులు అనేక కష్టాలకి లోనౌతారు.'— అన్నాడు శేఖర్, శంకర్‌కి జవాబుగా.

కమల కూడా వూరుకోలేకపోయింది. ఇలా అంది— 'మనం ఎల్లప్పుడూ ఆలోచిస్తుంటాం. అందుచేతనే సమస్యలు బయలుదేరుతుంటాయి. ఆలోచించటమే మానేస్తే అంతా సక్రమంగానే జరుగుతుంది.'

శంకర్‌కి ట్రెయిన్ వచ్చే టైం అయ్యింది. రిక్షాని పిలిచి, శంకర్ రిక్షా ఎక్కాడు. రోడ్డు మలుపు తిరిగే వరకూ అలాగే చూస్తూ వుండిపొయ్యాడు శేఖర్. అగోచరంలోకి చూస్తూ, ఆలోచనలు ఎలా మానాలా అని ఆలోచిస్తుంది కమల.

అయిందిచాలు...ఇంక చాలు తల్లీ...మా జీవితాల్లో ఇంకేంమిగల్లేదు.' తండ్రిప్రక్క పై శోకిస్తున్న తల్లి కవితను కలవరపరచింది.

ఇవన్నీ కవిత ఊహాలు. సహృదయంలో చెలరేగిన మమతను వర్షించే భవిష్యత్ ఆలోచనలు. ఆమె తన కుటుంబంలోని వ్యక్తులను గూర్చి భయంకరంగా ఆలోచించు కుంది. భవిష్యత్ కఠోరం అవుతుందని తెలిసి కూడా తండ్రి పొలం ఎందుకు అమ్ముతు న్నాడు?

తన సుఖంకోసం—తన శ్రేయస్సుకోసం-తండ్రి త్యాగంచేస్తున్నాడు. కుటుంబ సభ్యుల ఉమ్మడి సంపదను తనకు కైంకర్యం చేస్తు న్నాడు.

'భగవాన్ ఈ దారుణాన్ని తప్పించు - నాకో మార్గాన్ని చూపు.' కవిత ప్రార్థన ఆలకించిన భగవాన్ ఆమెకో మార్గం చూపాడు.

దృఢ నిశ్చయంతో తన కార్యక్రమం ప్రారంభించింది కవిత.

* * *

నాన్నా!

మీవంటి సహృదయుల్ని, ఉత్తముల్ని, తండ్రిగా పొందిన నేను అదృష్టవంతురాల్ని. మీ కుమార్తెగా జన్మించటం నా పూర్వజన్మ సుకృతం. అయితే నా పుట్టుక మిమ్మల్ని దురదృష్టవంతుల్ని చేసింది. క్రమక్రమంగా ఆస్తి హరించుకు పోయింది. ఆస్తితో పాటు మీ ఆరోగ్యంగా క్షీణించింది.

## సాగిపో!

సాగిపో జీవన రథంలో
సాగిపో ప్రగతిపథంలో!!
కాలమనె గుఱ్ఱానికి కళ్ళెం వేసి
ఈ లోకపు నోటికి వెనుగొళ్ళెం వేసి!!
అగమంటూ ఎవరయినా ఆక్షేపణ చేసినా
అదను చూసి నిన్ను మిగుల అవహేళన
చేసినా
ఎన్నెన్నో అడ్డంకులు క్షణక్షణము కలిగినా
ఆ బాధ భరింపలేక నీ హృదయం నలిగినా
పయనించే ఆ బాట మలుపులెన్నో తిరిగినా
ముందుకు పోజాలనంచు నిరాశ నీలో
పెరిగినా
ధైర్యంతో స్థయిర్యంతో దైవాన్నే
నమ్ముకొని
వెనుదిరిగి చూడక మునుముందుకె సాగిపో!!
సాగిపో జీవన రథంలో
సాగిపో ప్రగతి పథంలో.

—వై. వి. రమణ

అయినా మీరు నన్ను గారాబంగా పెంచారు. నా కోరికలను మన్నించారు. నా ఆశయాలను గౌరవించారు. నన్ను చదివించారు-ఉద్యోగం చేయటానికి అనుమతించారు-స్వేచ్ఛగా మసలటానికి అంగీకరించారు - నే నే పాపిష్టురాల్ని నాన్నా - మీ కెంత భారంగా వున్నానో పొలం అమ్మటానికి సిద్ధమైనపుడే తెలుస్తోంది.

నావలన కుటుంబ మంతా దరిద్రం కాకూడదు - నామూలంగా ఎవరి జీవితం శిథిలం కాకూడదు - ఎలాగైనా తమ్ముళ్ళను, చెల్లెళ్ళను, వృద్ధిలోనికి తీసుకురావాలని మీతోపాటు నేనూ కృషి చేసాను - నాజీవితం చాలీ చాలకుండానే వుంది - చెప్పాలంటే నవ్వుకూడ వస్తుంది-లాటరీ కూడా కట్టాను ఆ డబ్బుతో మీకు బాధలు తీరతాయని-

కులాచారాలు, పరువు ప్రతిష్టలు వీటికోసం నాజీవితం కోసం మీరు త్యాగానికి పూను కున్నారు-కాని నాన్నా, నా ఒక్కదానికోసం మీరు చేసే ఈ త్యాగం నా తర్వాత వారి జీవితాల్ని నరకం చెయ్యదూ?

అందుకే నాన్నా, మీరు చేయబోయే త్యాగాన్ని నేనే చేస్తున్నాను. నాకనుల ఎదుట పెరిగిన పసివారి ఆశల్ని త్రుంచలేను-వారి బ్రతుకుల్ని హీనపరచలేను-నేను పెండ్లి చేసుకుని కలుకలేను-నేను పోతే నా చెల్లెళు అచ్చటా ముచ్చటా తీరుస్తారు - నాతమ్ముళ్లు నాకు రెండింతలు తెస్తారు - ఆశీర్వదించండి నాన్నా-నేనూ ఆశీర్వదిస్తున్నాను.

ఆత్మహత్య పాపం అని నాకూ తెలుసు-అయితే ఆ పాపం ఎంతమంది జీవితాల బాగు చేస్తుంది-నన్ను క్షమించండి నాన్నా, కట్న కానుకల ప్రసక్తిలేని, ఆడదాని జీవితం దుర్భరం. కాని మంచిదినాలు వచ్చిన నాడు మీకడుపున పుడతాను.

మీకు అమ్మకు నా అంతిమనమస్కృతులు-తమ్ముళ్ళకు చెల్లాయిలకు కడసారి ఆశీస్సులు-

—మీ ప్రేమకు నోచుకోని కవిత.

కవిత మంచం ప్రక్కనే వున్న కాగితాన్ని రెండోకుమార్తె చదివితే విన్నారు-జానకి రామయ్య. త్రాగినగ్లాసు, ప్రక్కనే కాగితం విషంత్రాగి మరణించిందని నిర్ణయించారు-

కవిత శవాన్ని తీసుకుపోతుంటే ఇల్లంతా గొల్లుమన్నారు-

వీధిలో కారు ఆగింది - "కవితా దేవిగారు ఇల్లు ఇదేనాండి?" ఎవరో అడిగితే 'అవును' మరెవరో జవాబిచ్చారు.

'ఆమెకు లాటరీలో లక్షా పాతిక వేలు వచ్చాయి.' సూట్ వేసుకున్న వ్యక్తిమాటలు శోకాల్లో లీనమైనాయి-

స్వర్గకు నోచుకోని ఒకగులాబి రాలిపోయింది.


# కథాంజలి

[కథల మాస పత్రిక]

స్థాపితం 1938.

*

విడి ప్రతి ... 0-25 పై.

సంవత్సర చందా ... రూ. 4-00

(ప్రత్యేక సంచికలతో సహా)

అన్ని హిగ్గిన్ బాథమ్స్, స్వదేశమిత్రన్ బుక్ స్టాల్సులోనూ దొరకును.